

# అనగనగా... ఒక కథ

జ్యో

సుదర్శనం ఆఫీసులో పనైతే చేస్తున్నాడుగానీ మనసు మాత్రం పని మీద లేదు.

ఓ కథ అర్జెంటుగా రాయాలి! ఆఫీసు మేగజైన్ ఎడిటర్ రావుగారు వారం రోజుల్నించీ డిమాండ్ చేస్తున్నారు. ప్రతీ సంవత్సరం మేగజైన్‌లో కథో కవిత్వమో రాయటం ఆనవాయితీ అయిపోయింది అతనికి.

## ముగింపు దొరికిన కథ

ఇవ్వాళ రాగానే...సుదర్శనానికి ఇంటర్‌కమ్‌లో ఇంకో హెచ్చరికలాంటి సెటైర్-"ఏం మహారచయితగారూ డబ్బులొచ్చే పత్రికలగ్గానీ మాకు రాయరా?"

"అబ్బేబ్బే అదేం లేదండీ మంచి అయిడియా కోసం వెతుకుతున్నా-రేపు సండే కదా...ఇంట్లో రాసుకొచ్చి ఎల్లుండి మీకు కథ ఇచ్చేకనే నా వర్క్ టేబుల్ దగ్గరకి..వెళ్తాను."

హామీ అయితే ఇచ్చాడుగానీ...ఏం కథ రాయాలో సుదర్శనానికి థాటే రావట్లేదు. ఏదో పనులైతే నడుస్తున్నాయిగానీ మనసు రాయాల్సిన కథ మీదే వుంది. వెళ్లేముందు ఇంటర్‌కమ్ మళ్లీ మోగింది. "మొత్తం పేజీలన్నీ కంపోజ్ అయ్యాయి. మీ కథకోసం రెండు పేజీలు బ్లాంక్ పెట్టాను డమ్మీలో.." రావుగారి ఫైనల్ వార్నింగ్.

"ష్యూర్ సార్..మండే ఇచ్చేస్తా.." అనేసి ఫోన్ పెట్టి బైల్దేరాడు గానీ..ఏం కథరాయాలీ..ఏం రాయాలీ అనే ఆలోచనే జర్నీతో కూడా వస్తోంది.

కార్టూన్స్‌లో మగాళ్లూ-కథల్లో ఆడాళ్లూ ఏడుస్తున్నట్లు...బాధలు భరిస్తున్నట్లు రాస్తే..అవి సక్సెసైన ఫార్ములా-కానీ జీవితంలో?? జీవితంలో ఎవరూ??? సుదర్శనానికి సడన్‌గా స్ఫురించింది.

అమ్మానాన్నలు!! అవును-అమ్మానాన్నలే!!

కల్పితకథలో కన్నీళ్లూ..కార్టూన్లో నవ్వుతెచ్చే కన్నీళ్లూ ఉత్త ట్రాష్!

నిజ జీవితంలో మాత్రం??? ఖచ్చితంగా అ..మ్మా..నా..న్న..లే. ఇంటికొస్తోన్నంతసేపూ ..పలువిధాలుగా ఆలోచించి నిశ్చయానికి కూడా వచ్చాడు.

ఇంటికొచ్చాడు-

భార్య ఇంతియాజ్ పున్నమి చందమామంత గుండ్రంగా బొట్టుపెట్టుకుని తల నిండా మల్లెపూదండ పెట్టుకుని స్వాగతించింది. కానీ సుదర్శనానికి ఆమెని చూడగానే రోజులా 'హాయ్ డార్లింగ్' అని బుగ్గగిల్లుతూ లోపలికి రావాలని అనిపించలేదు-అనిపించలేదు కాదు..మర్చిపోయాడు.

అతనిలో 'అమ్మానాన్నలు' విశ్వరూపంగా చోటు చించుకుని నిలబడ్డాక..ఇబ్బందిపడి జీవితాన్ని గడిపేది 'అమ్మానాన్నలే' అని రైటర్ కోణంలో డిసైడైపోయాక రోజూరాగానే జరిగే ఫార్మాల్టికల్ సీను మారింది-

భార్య విస్తుపోయింది- 'ఈయనకేమయింది' అనుకుని అతని వెనకే లోపలికి వచ్చింది. 'బహుశా మావాళ్లో ఆయన బంధువులో కనిపించి ఉంటారేమో..' అనుకుంటూ-

వస్తూ వస్తూనే సుదర్శనం రాకింగ్ చైర్‌లో కూర్చుని ఇటూ అటూ ఊగులాడుతున్నాడు-

'అమ్మయ్య' అనుకుంది ఆవిడ- కథో కవిత్వమో రాసే మూడ్ వస్తే లేదా మూడ్‌కోసమో..ఆ ఆలోచన పూర్తయ్యేదాకా ఆయన రాకింగ్ ఛైర్లో ఊగిసలాడటం తను చాలాసార్లే చూసింది. 'ఇందూ..కాఫీ' అని కూడా అడగలేదు సుదర్శనం-

★ ★ ★

నిజానికి ఇప్పుడు అతని పేరు సుదర్శనం కాదు-సుభానీ!!

ఇంతియాజ్ పేరు అది కాదు-ఇందిర!!

మతాలు వేరైనా మమతలు కలిపేసిన వేళ..ఆమె పెద్దలు ఆచారం ప్రకారం సుదర్శనాన్ని 'సుభానీ'గా మార్చారు.

పెళ్లి..అదే..నిఖా జరిగింది-

తనకోసం అతను...ఇంట్లోవాళ్లనీ, తన ప్రేమకోసం అతను మతాన్నీ, చివరాఖరికి పేరునీ కూడా వదిలేశాడు- ఇంతియాజ్ పులకించలేదు-చాలా బాధపడింది.

ఆ రాత్రి ఆమెని అతని గదిలోకి పంపించారు. లోపలికి పంపి బైటవాళ్లు తలుపులు మూయగానే ఆమె సరాసరి డ్రస్సింగ్ టేబుల్ దగ్గరికి వెళ్లింది.

అద్దంలో చూసుకుంటూ పున్నమి చందమామలాంటి గుండ్రటి బొట్టుపెట్టుకుని భర్త దగ్గరకి వచ్చింది-

"ఇం..తి..యా..జ్.." ప్రశ్నో ప్రశంసో తెలియని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ అన్నాడు అతను.

"నన్ను ఇంతియాజ్ అని పిలవకండి..నా పేరు ఇవాల్టి నుంచి ఇందిర-" ఆమె గొంతులో ఓ స్థిరత్వం - ఓ ప్రతీకారం..ఒక ప్రేమానురాగం..సుదర్శనానికి ఆమెలో ఓ తిరుగుబాటు..ఓ లొంగుబాటు కూడా కనిపించింది. ప్రశ్నలెయ్యకుండానే సమాధానం పొంది ఆమెని దగ్గరకి తీసుకున్నాడు.

ఆవేళ్టి నుంచి ఇంతియాజ్ సుదర్శనానికి ఇందిరే!!

ఇందిరకెప్పుడూ అతను సుభానీ కాలేదు!!

★ ★ ★

ఇది జరిగాక...సుదర్శనం కుటుంబమేకాక రెండో కుటుంబం కూడా మానసికంగా సాంఘికంగా ఆ జంటని వెలేసేయ్-ఒకళ్లు కొడుకువల్ల..ఇంకోళ్లు కూతురు

"భలేవారే..ఆ బ్రహ్మాదేవుడే చాలా కథలకి ముగింపు చెప్పలేక ఫెయిలై...అర్థాంతరంగా ఫుల్‌స్టాపు పెట్టేస్తుంటాడు" కాజువల్‌గా అన్నమాటని కాజువల్‌గానే పట్టించుకున్నాడు సుదర్శనం- ఆ కథకి 'ముగింపులేని కథ' అని పేరు పెట్టి రాసి, మేగజైన్‌కి ఇచ్చాడు...అచ్చయింది.

వల్ల-

వేడి వేడి కాఫీ తీసుకొచ్చి రాకింగ్ ఛైర్ ఆపింది..ఇందిర- "కాఫీ అండీ కాఫీ! ఇన్‌స్టెంట్ స్ట్రెంగ్త్!! ఇన్‌స్టెంట్ ప్రిపరేషన్!! టింగ్ టింగ్!!!" అని రేడియో ప్రకటనలా ఉత్సాహబరచపోయింది-

ఉలిక్కిపడి అందుకుని గబ్బుక్కున మూడు గుక్కల్లో తాగేశాడు సుదర్శనం.

ఆమెకి డౌట్ పెరిగింది- "మూడ్ బాగా లేదనుకుంటా శ్రీవారికి" అంది.

"అబ్బే ఏం లేదు-బానే వున్నా ఇందిరా!"

"అబద్ధం ఆడద్దు- నేను కాఫీలో పంచదార వెయ్యలేదు- మీరు చెప్పలేదు! అంటే మీరు..ఇక్కడైతే పక్కా లేరు."

సుదర్శనం ఆమెకేసి చూశాడుగానీ కళ్లలో ఏ భావమూ లేదు.

బ్లాంక్ లుక్..!!

"ఓ...అర్థమైంది"

'యురేకా' అన్నట్లు అరిచింది ఇందిర.

"మీరు ఆఫీసు మేగజైన్‌కి కథ రాయాలన్నారు-ఆ మూడ్‌లో వున్నారు-యామై కరక్ట్?"

అవును అన్నట్లు ఫీలింగ్ లేని నవ్వు నవ్వాడు సుదర్శనం.

"థాట్ వచ్చిందా-పాయింట్ దొరికిందా?"

"కథ అయితే రడీగానే వుంది-కానీ.."

"నాకు డిక్టేట్ చేయండి!!! ముత్యాల్లాంటి అక్షరాలు పాటలా పరిమళించే అక్షరాలూ నా ప్రత్యేకత..టింగ్ టింగ్.."

ఇందిర చేస్తున్న అల్లరీ.. యాక్టివ్.. మూడూ.. ఏమీ సుదర్శనాన్ని ఎట్రాక్ట్ చేయట్లేదు-

పెన్నూ కాయితాలూ తెచ్చుకుని ఎదురుగా కూచుంది-

"ఏంటి లైన్? లవ్ స్టోరీనా? హీరో ఎక్కడ కలుస్తాడు? హీరోయిన్ ఓకే అందా? పెళ్లెక్కడ జరిగింది? ఇద్దరివైపు పెద్దవాళ్లూ...ఒప్పుకు...న్నా..."

అంతవరకూ గడగడా మాట్లాడుతున్న ఇందిర గొంతు వణుకుతో వాక్యం పూర్తిచేయలేకపోయింది. అంత ఉత్సాహమూ...నీరుగారి ఆమె కళ్లల్లో పొంగింది.

ఇందిర గొంతులో అపశృతి వినగానే సుదర్శనం మనసు కదిలి వాస్తవానికి వచ్చాడు.

"కథ రడీయే ఇందిరా..కానీ తల్లితండ్రుల్ని హీరోహీరోయిన్లకి ఎలా కలుపుతామా అని.... ఆ ముగింపు తోచట్లేదు.."

"మన కథే రాస్తున్నారా? అయితే కథ పేరు 'ముగింపు లేని కథ' అని పెట్టేద్దాం-!"

"నో..ముగింపు చెప్పకపోతే కథ రాసినవాళ్లు ఫెయిలయినట్లే.."

"భలేవారే..ఆ బ్రహ్మదేవుడే చాలా కథలకి ముగింపు చెప్పలేక ఫెయిలై...అర్థాంతరంగా ఫుల్‌స్టాపు పెట్టేస్తుంటాడు"

కాజువల్‌గా అన్నమాటని కాజువల్‌గానే పట్టించుకున్నాడు సుదర్శనం- ఆ కథకి 'ముగింపులేని కథ' అని పేరు పెట్టి రాసి, మేగజైన్‌కి ఇచ్చాడు...అచ్చయింది.

★ ★ ★

30 ఏళ్లు గడిచిపోయేదాకా సుదర్శనం ఇందిర పెద్దవాళ్ల గురించి ఆలోచిస్తున్నప్పుడు ఈ 'ముగింపులేని కథ' గురించి ఆలోచిస్తూనే వున్నారు. వాళ్ల పెద్దవాళ్లు కూడా ఏడో దశకంలోకి వచ్చారు-వయసులు వడలినా మనసు మరలలేదు. 'ఓ రకంగా వాళ్ల పట్టుదలకి జోహార్లే..' అనుకుంటూ ఉండేవాళ్లు-

కొడుక్కీ కూతురికీ వాళ్లిష్టపడ్డ పెళ్లిళ్లు చేశారు.

సుదర్శనం ఇందిరా తాతాబామ్మలు కూడా అయ్యారు. హేపీగా వున్నారు.

ఆ తర్వాత కొన్నాళ్లకి...పెళ్లయిన కొత్తల్లో రాసిన కథకి 'ముగింపులేని కథ'కి ముగింపు చెప్పింది ఇందిర.



ఓరోజు హఠాత్తుగా స్పృహ కోల్పోయింది-సెరిబ్రెల్ హెమరేజ్తో గాడిదగుడ్డో అని ఇందిర చనిపోయాక డాక్టర్లు ముగింపు చెప్పారు.

అప్పుడు..అప్పుడొచ్చారు..ఇద్దరివైపు వృద్ధులూ-

అందరూ కల్సి భోరుమన్నారు-ఓవర్ యాక్షన్ చేశారు.

కొందరు 'దహనం' చేయాలన్నారు. కొందరు 'ఖననం' చేయాలి అన్నారు. ఇందిర అనుకున్న ముగింపు దొరికినట్లే దొరికి మాయమైంది.

సుదర్శనానికి అప్పుడు అసలైన ముగింపు తోచింది-

అందర్నీ చూసి 'గెటౌట్' అని అరచాడు. యస్ అదే ముగింపు. ఆ కేకతో వాళ్లు ఇంట్లోంచి గుండెల్లోంచి వెళ్లిపోయారు.

ఈ ముగింపు చూసి ఇందిర ఫోటో తృప్తిగా నవ్వింది.

*